మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 4 డిసెంబరు 2024 పేజీలు 8

# 'పుర' అధికారుల ఇష్టారాజ్యం

- కౌన్సిలర్ల ఫోన్లు ఎత్తడం లేదు
- ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదు
- మేనేజర్ ఎవరో గుర్తుపట్టే పరిస్థితి లేదు
- ఏడాది ప్రజా పాలన సమావేశానికి సరైన సమాచారం ఇవ్వలేదు
- మున్సిపల్ కమిషనర్, మేనేజర్లపై కౌన్సిలర్ల ధ్వజం


మున్సిపల్ కమిషనర్ను ప్రశ్నిస్తున్న కౌన్సిలర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ మున్సిపల్ కార్యాలయం అధికారుల పనితీరుపై కౌన్సిలర్లు ధ్వజమెత్తారు మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్య వైఖరి మేనేజర్ ఇష్టారాజ్యంగా మున్సిపల్ కార్యాలయం మారిందని కౌన్సిలర్లు ఆరోపించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఏడాది ప్రజా పాలన కార్యక్రమం లో కౌన్సిలర్లు తమ ఆవేదనను ఆవేశాన్ని బయటపెట్టారు. ఏడాది ప్రజా పాలన విజయోత్సవాల భాగంగా నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కార్మికులకు సేఫ్టీ దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు రుణాల పంపిణీ మున్సిపల్ కార్మికులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా జరిగిన ఏర్పాట్లపై కౌన్సిలర్లు కమిషనర్ పై ఏడాది పాలన ఉత్సవాల సందర్భంగా భారీ ఎత్తున ఏర్పాటు చేయాల్సిన మున్సిపల్ అధికారులు నామమాత్రంగా కార్యక్రమాన్ని చేస్తున్నారని కౌన్సిలర్లు స్థానిక శాసనసభ్యులు వస్తున్నప్పటికీ మున్సిపల్ కార్యాలయం బయట వచ్చేవారికి స్వాగతం పలికె ఫ్లెక్సీ కూడా లేదని ఏర్పాటు చేసిన మైకు బయటకు వినిపించడం లేదని కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ముఖ్యంగా కౌన్సిలర్లు ప్రజా సమస్యలపైఫోన్ చేస్తే ఫోన్ ఎత్తడం లేదని సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఇక కార్యాలయం మేనేజర్ సైతం ఎవరన్నది గుర్తుపట్టే పరిస్థితి

2లో


మున్సిపల్ కమిషనర్ను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి

# దివ్యాంగుల సంక్షేమం కోసమే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు

## - కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** దివ్యాంగుల సంక్షేమ కోసం ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళవారం అంబేద్కర్ అడిటోరియం లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు సమాన అవకాశాలు,గౌరవంగా జీవించేందుకు కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల సమస్య లు పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు అంగవైకల్య నిర్ధారణ కు సదరం క్యాంపులు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో మంగళ,బుధ,గురువారాల్లో నవంబర్ మాసం లో నిర్వహించి 600 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇంకా మిగిలిన వారికి మీ సేవ ద్వారా స్లాట్ ల ప్రకారం డిసెంబర్ మాసం లో సదరం క్యాంపులు నిర్వహణ షెడ్యూల్ బుధవారం ప్రకటించ నున్నట్లు తెలిపారు. 2 బెడ్ రూం ఇండ్ల కేటాయింపు లో

మిగతా 2లో

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన అందిస్తాం

## - స్థానిక మ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన అందిస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా మంగళవారం పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు, ఈ ర్యాలీ పాలమూరు చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు సాగింది, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే పరిశీలించి పట్టణ మహిళా సంఘం సభ్యులకు ఒక లక్ష ముప్పై వేల చెక్కు ను అందజేశారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడమే లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు, ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని, కాంగ్రెస్ పార్టీ తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, కమిషనర్ మహమ్మద్ షేక్, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, భూపతి రెడ్డి, జిల్లెల్ల రాములు, కౌన్సిలర్లు గోరటి శ్రీను వాసులు, ఎజాస్, బాలు నాయక్, రవీందర్, యువ నాయకులు సంతు యాదవ్, రమకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, మహిళా సంఘం సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, ఉన్నారు.






## 'పుర' అధికారుల ఇష్టారాజ్యం

(మొదటి పేజీ తరువాయి)



లేకుండా పోయిందని ఏడాది పాలన విజయోత్సవాలకు సంబంధించి చేసే ఏర్పాట్లకు అధికారులు తమ జేబు నుండి డబ్బులు ఏమి ఇవ్వరని మరి ఏర్పాట్లు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజా పాలన విజయోత్సవలకు సంబంధించి జరిగే కార్యక్రమాలకు కౌన్సిలర్లకు సరైన సమాచారం లేదని కౌన్సిలర్ అన్న కనీసం మర్యాద పాటించకుండా అటెండర్ తో ఫోన్ చేయించడం ఎంతవరకు సమంజసం అని మున్సిపల్ కమిషనర్ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తే కార్యాలయానికి తాళం వేస్తామని కూడా ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి జోక్యం చేసుకొని మున్సిపల్ కౌన్సిలర్లతో విజయోత్సవ కార్యక్రమాలకు సంబంధించి ఎలాంటి సమావేశం పెట్టకుండా వారితో చర్చించకుండా కనీసం వారికి సరైన సమాచారం ఇవ్వకుండా ఎలా కార్యక్రమాన్ని నిర్వహిస్తారని మున్సిపల్ కమిషనర్ ప్రశ్నించారు మున్సిపల్ కమిషనర్ అక్కడ ఉన్న ఉద్యోగులు నెపం తమది కాదంటే తమదంటూ ఒకరిపై ఒకరు నెట్టుకోవడం పలువురిని ఆశ్చర్యాన్ని గురిచేసింది.

## రేపు కొలువుధీరనున్న నూతన మార్కెట్ కమిటీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గం రేపు గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా పొమాల్ గ్రామానికి చెందిన హరలింగం,వైస్ చైర్మన్ గా తులసిరామ్ నాయక్,మార్కెట్ డైరెక్టర్లుతో నూతనంగా కొలువుదీరనుందీ. ప్రమాణస్వీకార మహెూత్సవ సమీక్ష సమావేశం నిన్న మంగళవారం బాలాజీ మార్కెట్ యార్డ్ లో చైర్మన్ అధ్యక్షతన జరిగింది.

## దివ్యాంగుల సంక్షేమం కోసమే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

దివ్యా%శీ%గుల కు 5 శాతం కోటా కల్పించినట్లు,అర్హత కలిగిన వారికి 2 బెడ్ రూం ఇండ్ల కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు స్థలం ఉన్న వారికి అర్హులైన దివ్యా%శీ%గులకు 5 లక్షల రూ.లు సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. పెన్షన్‌లు ప్రభుత్వం ఆదేశాలు ననుసరించి మంజూరు చేయ నున్నట్లు తెలిపారు. పలువురు స్వచ్ఛందసంస్థలు దివ్యా%శీ%గులు కోరినట్లు సీనియర్ సిటిజన్ లు,దివ్యా%శీ%గులకు హెూం, దివ్యా% శీ%గులకు క్రీడాస్థలంకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని, మహిళా శిశు సంక్షేమ శాఖ,వైద్య ఆరోగ్య శాఖ,డి.ఆర్.డి. ఓలను ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిర మాట్లాడుతూ దివ్యా%శీ%గుల హక్కుల చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.దివ్యా%శీ%గులకు చట్ట పరంగా లీగల్ గా సహాయం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించాలని అన్నారు. పారా లీగల్ వాలంటీర్ గా కమిటీ లలో దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. డి.ఆర్.డి. ఓ నర్సింహులు మాట్లాడుతూ జిల్లాలో 13285 మందికి 5 కోట్ల 33 లక్షల ప్రతి నెల పెన్షన్ లు అంద చేస్తున్నట్లు తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా దివ్యాం గులకు జాబ్ కార్డ్ జారీ చేసి నర్సరీ ల నిర్వహణ, వాటరింగ్ పనుల ద్వారా ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. లీడ్ బ్యాంకు మేనేజర్ భాస్కర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ్యులకు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్ లు,మెమెంటో లు కలెక్టర్ అంద చేశారు. దివ్యాంగుల కు ఉపకరణాలు అంద చేశారు. దివ్యాంగుల సంస్థల కు చెందిన వారిని సత్కరించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, డిపిఆర్వో శ్రీనివాస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా బ్రహ్మ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల వ్యవస్థాపకులు గన్నోజు చంద్రశేఖర్ , రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, దివ్యాంగుల అసోసియేషన్ లు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.తొలుత స్టేడియం నుండి అంబేద్కర్ ఆడిటోరియం వరకు దివ్యాంగులు వాకథాన్ నిర్వహించారు.

# బంగారు వ్యాపారి హత్య కేసును ఛేదించి వనపర్తి జిల్లా పోలీసులు

## - పథకం ప్రకారం వ్యాపారి హత్య. - 70లక్షలు స్వాధీనం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్








**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వనపర్తి వ్యాపారంలో నష్టం వచ్చిందని ఆ అప్పుల నుండి బయట పడడానికి తనను నమ్మిన బంగారు వ్యాపారి దగ్గరున్న సొమ్మును కాజేసి నిండు ప్రాణాలు తీసి కటకటాల పాలయ్యారు కొందరు ప్రబుద్ధులు. మంగళవారం రోజు సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో బంగారు వ్యాపారి హత్య కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వివరాలు వెల్లడించారు. ఈ హత్య కేసులో నిందితులు %ూ%-1: దీపక్ మాలి %ా/శీ% షోహన్ లాల్ మాలి, వయస్సు 24 సం.లు, కులం: మార్వాడి, వృత్తి : బంగారు వ్యాపారం, %=/ా% గురబచ్చరాజ్ గ్రామం, చంద్రావల్ నగర్ మండలం, సోజత్ తాలూకా, పాళీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం, ప్రస్తుతం బిజనపల్లి గ్రామం %ం% మండలం, నాగర్ కర్నూల్ జిల్లా. %ూ%-2: రమేష్ మాలి %ా/శీ% షోహన్ లాల్ మాలి, వయస్సు: 22 సం.లు, కులం: మార్వాడి, వృత్తి : బంగారు వ్యాపారం, %=/ా% దవస్టియోకా బస్ గురబచ్చరాజ్ గ్రామం, చండావల్ నగర్ మండలం, సోజత్ తాలూకా, పాళీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం, ప్రస్తుతం బిజనపల్లి గ్రామం %ం% మండలం, నాగర్ కర్నూల్ జిల్లా, %ూ%-3: జగదీష్ భార్వాడ్ %ా/శీ% బైరారం, వయస్సు: 26 సం.లు, కులం: %ాజ%-మేఘ్వాల్, వృత్తి: విద్యార్థి %=/శీ% మేఘ్వల్కో బస్, హిరవాస్ గ్రామం, గుడరాం సింగ్ మండలం, సోజత్ తాలూకా, పాళీ %ూ%-4: ముఖేష్ మేఘ్వాల్ 5/0 ఉమరాం, వయస్సు: 27 సం.లు, కులం: %ాజ%- మేఘ్వాల్, వృత్తి : పెయింటర్, %=/శీ% మలియోంక బస్, గురబచ్చరాజ్ గ్రామం, చండవల్ మండలం, సోజత్ తాలూకా, పాళీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం, రాజస్థాన్ కు చెందిన దీపక్ అనే వ్యక్తి నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో ధనలక్ష్మి నగల దుకాణం నిర్వహిస్తున్నాడు. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన శేషు బంగారు, వెండితో తయారు చేసిన నగలను నాగర్ కర్నూలు, బిజినపల్లీ, ఇతర సమీప ప్రాంతాల్లోని దుకాణాలకు సరఫరా చేసి నగదును తీసుకెళ్ళేవాడు. అతని దగ్గరనే బంగారు ఆభరణాలను తీసుకునేవాడు అయితే రాజస్తాన్ రాష్ట్రానికి చెందినా దీపక్ వ్యాపారంలో నష్టం వచ్చి అప్పులు చేసి, ఆర్థిక ఇబ్బందుల కలిగినందున, తన షాపు కు రేగులేర్ గా వచ్చే బంగారు వ్యాపారి శేషు వచ్చినప్పుడు అతనితో ఎక్కువ బంగారం మరియు డబ్బులు ఉన్నది. చూసి ఎలాగైనా తను చేసిన అప్పులు తీర్చాలనే ఉద్దేశంతో శేషును తుదిముట్టించి అట్టి బంగారు మరియు డబ్బులను దోచుకోవాలనే ఉద్దేశంతో రాజస్తాన్ లో వున్న తన తమ్ముడు రమేష్ కు ఫోన్ చేసి తన పథకం గురించి చెప్పిగా అతను ఒప్పుకొని అట్టి విషయం నిందితులు జగదీశ్ మరియు ముకేష్ లకు చెప్పగా వారు కూడా ఒప్పుకునారు. పతకం ప్రకారం తేది 21.11.2024 రోజు రమేష్ తన తో పాటు నిందితులు జగదీశ్ మరియు ముకేష్ లను జైపూర్ నుండి హైదరాబాద్ కు దీపక్ బుక్ చేసిన ఫ్లైట్ లో వచ్చి జడచెర్ల వద్ద ఉండగా, వారిని తీసుకొనిరావటానికి వెళ్ళుచున్న దీపక్ కు శేషు, ఫోన్ చేసి నాకు ఇవ్వాల్సిన డబ్బులు ఇస్తే నేను మహబుబ్ నగర్ వెళ్ళాలని చెప్పగా, దీపక్ తన బొలెరో లో రాజస్తాన్ నుండి వచ్చిన ఆ ముగ్గురిని జడ్చర్ల నుండి బూత్పూర్ మీదుగా బిజినేపల్లికి వస్తూ పథకం ప్రకారం వారిముగ్గురిని మంగనూర్ గ్రామంలో ఆంజనేయస్వామి గుడివద్ద దింపేసి, బిజినేపల్లికి వచ్చి మద్యాహ్నం అందాజా 2:30 గంటలప్పుడు తన షాప్ కు వచ్చిన బంగారు వ్యాపారి శేషుకి తను ఇవ్వవలిసిన పాత బాకి డబ్బులు రూ.6,50,000/- ఇచ్చి మహబూబ్ నాగర్ కు వెల్లుతున్నానని చెప్పిన శేషును పథకం ప్రకారం నేను కూడా మహబూబ్ నాగర్ కు వస్తున్నానని శేషు ను తన బొలెరో లో ఎక్కించు కొని బూత్పూర్ వైపు వెల్లుచూ ఇదివరకే మంగనూర్ లో ఉన్న ఆ ముగ్గురిని తన కారులో ఎక్కించుకొని కొద్ది దూరం వెళ్ళిన తరువాత నిందితుడు జగదీశ్ మరియు రమేష్ లు కలిసి, శేషును చేతులతో గట్టిగా అతను స్పృహ కోలుపోగా శేషు చేతిలో ఉన్న ఫోన్ ను తీసుకొని హైవే పై వెళ్ళుచు నీల్లున్న వాగులోకి విసిరేసి ఎవరులేని ప్రాంతం కొరకు వెతుకుచూ చిన్నంబవి మండలం వెలగొండ గ్రామ సమీపంలో స్పృహలోకి వచ్చిన శేషును ఆ నలుగురు కలిసి అక్కడే అదే బొలెరో లో తువాలతో ముక్కు నోరు మూసి ఉపిరి ఆడకుండా చేసి చంపి %దీ.ు% రోడ్ ప్రక్కన గుంతలో పడవేసి మృతుని బంగారు ఆభరణాలు మరియు నగదు దోచుకెల్లిచూ సాక్షం ఉండకూడదని అతని ఖాలీ బ్యాగ్ లో శేషు వస్తువులు బట్టలు పెట్టి బుద్దారం గండి చెరువులో పడవేసి వెల్లినామని నిందితులు నలుగురు వారు చేసిన నేరం ఒప్పుకున్నారు. ఇట్టి కేసు విచారణలో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నిందితులను పట్టుకొనుటకు ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. ప్రత్యేక బృందం పోలీసులు ఈరోజు ఉదయం నమ్మదయిన సమాచారం పై బిజినపల్లిలో నిందితుడు %ూ%-1 తన బొలెరో వాహనంలో నాగర్ కర్నూల్ వైపు వెళుచుండగా పట్టుకొని వనపర్తి సిఐగా ఎదుట హాజరు నిందితుడు యువతను చేసిన నేరము ఒప్పుకున్నందున అతని ద్వారా మరియు బిజినపల్లిలో అతను కిరాయి ఉంటున్నా ఇంటిలో ఉన్న మిగతా నిందితులను పట్టుకుని వారి ఆధీనంలో నుండి స్వాధీనంపరుచుకున్న బంగారు, వెండి, ఆభరణాలు నగదు రూపాయలు, మరియు వారు నేరం చేయు క్రమంగా ఉపయోగించిన వారి సెల్ ఫోన్లను వాహనాలు సీజ్ చేయడమైనది. బంగారు 780 గ్రాములు 57 లక్షలు వెండి 7177 గ్రాములు 6 లక్షల 53 వేలు నగదు రూపాయలు 6 లక్షల 53 వేలు వాటి విలువ మొత్తం 70 లక్షల 6వేల రూపాయలు ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సీఐ, కృష్ణ, సిసిఎస్ సీఐ, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సి సి ఎస్ ఎస్సైలు, రామరాజు,వేణు తిరుపతి రెడ్డి, గోపాల్పేట ఎస్సై నరేష్,వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అబినధించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పి, రాందాస్ తేజవాత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు. వనపర్తి సీఐ, కృష్ణ, సిసిఎస్ సీఐ, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సి సి ఎస్ ఎస్సైలు, రామరాజు,వేణు తిరుపతి రెడ్డి, గోపాల్పేట ఎస్సై నరేష్,వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీసు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# అవినీతి నిరోధక వారోత్సవాల పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** డిసెంబరు 3 నుండి 9వ తేదీ వరకు జరిగే అవినీతి నిరోధక వారోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో అవినీతి రహిత సమాజం ఆవశ్యకతను ఆమె నొక్కిచెప్పారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కలలుగన్న బంగారు తెలంగాణకు అవినీతి రహిత సమాజం దారి చూపుతుందని ఉద్ఘాటించారు. ప్రజల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, చట్టవిరుద్ధమైన మార్గాల్లో పనిని పొందడానికి మధ్యవర్తులు అవినీతికి పాల్పడే అవకాశాన్ని అరికట్టాలని ఆమె అన్ని ర్యాంక్‌లు, అన్ని విభాగాల ప్రభుత్వ ఉద్యోగులను హెచ్చరించారు. తదుపరి కార్యక్రమంలో పాఠశాల, ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం, ర్యాలీలు నిర్వహించడం , దోషులకు శిక్ష పడిన అవినీతి కేసుల్లోని ఫిర్యాదుదారులు, సాక్షులను సన్మానించడం వంటివి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి శంకర్, ఏ సి బి రేంజ్ ఇన్స్పెక్టర్ లు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ, లింగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన అలంపూర్ న్యాయవాదులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కుశ ని మంగళవారం రోజు అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మలిపెద్ది సురేష్ కుమార్ శెట్టి అద్వర్యం లో న్యాయవాదులు శ్రీనివాసులు, యాకోబు, నాగయ్య, ఉమాపతి మంగళవారం గద్వాలలో కోర్టులో కలిసి అలంపూర్ కోర్టులో క్యాంటీన్ ఏర్పాటు కొరకు అనుమతులు ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చారు. కోర్టుకు వచ్చిన కక్షిదాలు, న్యాయవాదులు, సిబ్బంది , సాక్షులుగా వచ్చిన సాధారణ వ్యక్తులు అధికారులు సమీపంలో ఆహారం దొరకక చాల ఇబ్బందులు ఎదురు కొంటున్నారని, కాంటీన్ ఏర్పాటు ఆవశ్యకతను జిల్లా జడ్జికి వివరించినట్లు సురేష్ కుమార్ తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా జడ్జి అలంపూర్ బార్ అసోసియేషన్ సభ్యులకు పలు సూచనలు చేసారు, కోర్టులో నిర్వయించే క్యాంటీన్లో నాన్యతమైన ఆహారాన్ని లాభాపేక్ష లేకుండా నిర్వయించాలని అలాంటివారు ముందుకొస్తే అనుమతి కొరకు హై కోర్టుకు తెలియజేస్తానని జిల్లా జడ్జి చేప్పినట్లు సురేష్ కుమార్ చెప్పారు. అలంపూర్ కోర్టుకు సమీపంలో కనీసం టీ బిస్కూట్ మరియు మంచి నీళ్లు కూడా దొరకడము లేదని కోర్టుకు వచ్చే వివిధరకాల ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నారు క్యాంటీన్ ఏర్పాటు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు తెలియజేసారు.

## మెగా పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో విజయ డైరీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పశువైద్య శిబిరాన్ని గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో పశు వైద్యుల బృందం తో పాటు, విజయ డైరీ నిర్వాహకులు వీరెడ్డి శ్యాం సుంధర్ రెడ్డి, గ్రామ ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మగోని రవి గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎముక శ్రీహరి, కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య,నాప మల్లయ్య, చిక్కొండ శ్రీశైలం, చిక్కొండ బీరయ్య, చిక్కొండ సత్తేల్, చిక్కొండ శివ, నాప ఆంజనేయులు, నాప బిక్షపతి, చిక్కొండ సత్తయ్య, వీరెడ్డి అంజిరెడ్డి, వీరెడ్డి రంగారెడ్డి, డొక్కా బాల్ రాజ్, తాడెం ఆంజనేయులు, పిప్పల్ల రామస్వామీ తదితరులు రైతులు ఉన్నారు.

## విద్యుత్ షాక్కు గురై మహిళ మృతి



**గోపాలపేట మేజర్న్యూస్:** మున్ననూరు గ్రామానికి చెందిన వలిగి యాదమ్మ (41) విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన యాదమ్మ ఉదయం విద్యుత్ స్తంభం మెయిన్వేర్ కు షార్ట్ సర్క్యూట్ అయ్యి విద్యుత్ స్తంభా నుంచి ఇంటికి వస్తున్న సర్వీస్ వైరు సపోర్టు బైండింగ్ వైరుకు విద్యుత్ షాక్ రావడంతో అది గమనించని యాదమ్మ చేతితో పట్టుకుని పక్కకు తీస్తుండగా విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందిందని ఎస్ఐ తెలిపారు మృతురాలి కుమారుడు వలిగిశివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### - మృతుడిదీ ఎర్రగుంట్ల గ్రామం కర్నూలు జిల్లా





**బాలానగర్, మేజర్ న్యూస్ :** బాలానగర్ మండలం పెద్దాయపల్లి చౌరస్తాలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వనపర్తి వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న తుఫాన్ వాహనం ఎదురుగా రోడ్డు దాటుతున్న ప్రవీణ్ (35)సం ఢీ కొట్టి, అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టి ఆగిపోయింది. ఈ ప్రమాదంలో రోడ్డు దాటుతున్న ప్రవీణ్ అక్కడికక్కడే మరణించగా, తుఫాన్ వాహనంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులలో ఒక మహిళకు స్వల్ప గాయాలయ్యాయనీ . క్షతగాత్రురాలిని 108 అంబులెన్స్ లో మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు ఎస్సై తిరుపాజి తెలిపారు. మృతుడిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా , డోన్ నియోజకవర్గం , ఎర్రగుంట్ల గ్రామమని , కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు.

# మారింది పాలకులే... పాలన కాదు

### - దోపిడీలో నోటి దురదలో ఇద్దరు దొందు దోందే - మోడీని విమర్శించే స్థాయి నికెక్కడిది

### - బిబిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ మండిపాటు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రభుత్వం పాలకులు మారారు కానీ పాలన మారలేదని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ ద్వజమెత్తారు.మంగళవారం నారాయణపేట పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.శ్రీనివాసులు,సీనియర్ నాయకులు నర్సన్ గౌడ్ ,రామచంద్రయ్య,ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్,కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్యరఘుపాల్ లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీ ల గారడితో 6 అబద్ధాలు 66 మోసాలతో అధికారంలోకి వచ్చిందన్నారు.రైతు రుణమాఫి లేదు,ఏడాది అయినా రైతు బరోసా లేదని,మహాలక్ష్మి పేరుతో మహిళలను మోసం చేశారని అన్నారు.అలాగే గృహజ్యోతితో మహిళలను మోసం చేశారని,వృద్దులకు చేయూత అందించలేదని,యువత వికాసం మరిచారని సొంతిల్లు కలగానే మిగిలి పోయిందని విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలు రోడ్డున పడ్డారనీ అన్నారు.బి ఆర్ ఎస్,కాంగ్రెస్ దోచుకోవడం లో రెండు పార్టీలు ఒక్కటేనని, అంతే కాకుండా పదేళ్లు బి ఆర్ ఎస్ కే.ట్యాక్స్ ఇప్పుడు కాంగ్రెస్ ఆర్ ఆర్ ట్యాక్స్ చెల్లిస్తున్నదని విమర్శించారు.అలాగే ప్రజాస్వామ్యాన్ని పాతర వేశారని ప్రజలు వీరి పాలనలో భూమి, ఇళ్లు కోల్పోయారని.రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు చేశారని ఆడబిడ్డలు ఆక్రందనలు చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.చేసింది చెప్పుకునేందుకు ఏమి లేక నాడు కేసీఆర్ నేడు రేవంత్ రెడ్డి ప్రధానిపై అసందర్భ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధానిని కానీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని విమర్శించే అర్హత లేదని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేసిన గ్యారెంటీ ల పై శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు.సి ఎం నారాయణపేట జిల్లా సొంత నియోజకవర్గంలో ఏమి జరుగుతోంది మీరు ఏమేరకు స్పందించారు అని ప్రశ్నించారు. నిజాయితీ ఉంటే ఒక్క హామినైన అమలు చేశామని గుండెపై చెయ్యి వేసుకుని ఉత్సవాలు జరుపు కోవాలని డిమాండ్ చేశారు.ఇకనైనా విమర్శించే ముందు ఆలోచించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.ఈ సమావేశంలో నాయకులు జి.కే.నర్సింహులు తిరుపతి రెడ్డి,గోపాల్ రావు,సాయిబన్న,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం : జిల్లా జడ్జి రఫీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజీమార్గమే రాజమార్గం అని నారాయణపేట జిల్లా జడ్జి అబ్దుల్ రఫీ అన్నారు.మంగళవారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పోలీస్ మీటింగ్లో ఈ నెల 14నా శనివారం రోజున జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్యలను పరిష్కారం చెయ్యాలని నారాయణపేట జిల్లాలో ఉన్న 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న అన్నీ రకాల కేసులు, పోలీస్ అధికారులకు 6500 ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90 నుంచి 100శాతం వరకు రాజిమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజలు 14న జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం పొందాలని ఈ సందర్భంగా కక్షిదారులకు తెలిపారు. తదుపరి ఈ సందర్భంగా జిల్లా సబ్ డివిషనల్ పోలీస్ ఆఫీసర్ లింగయ్య గారు మాట్లాడుతూ డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్లో న్యాయ మూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90% వరకు రాజిమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు వీంధ్య నాయక్ , ఉమర్, ఫారిన్ బేగం, జాకీయ్య సుల్తానా డిఎస్పీ లింగయ్య, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కే లక్ష్మిపతి గౌడ్, నాగేశ్వరి పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ బలప్ప, సురేష్ కుమార్, మెనూ డి ఆర్ ఓ రాంచందర్, పోలీస్ అధికారులు, కోర్టు కాన్స్టేబుల్స్ పాల్గొన్నారు.

## మదనాపురం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మదనాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేకు కట్ చేసిన మండల నాయకులు మార్కెట్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్ మాట్లాడుతూ తెలం గాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికి సంవత్సరం పూర్తయింది. రాష్ట్రంలోని ప్రజలకు ప్రజా పాలన అందుతుంది. పాలమూరు ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ప్రజాపాలన అందుతుం దన్నారు.దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి విశ్రాంతి లేకుండా కష్టపడుతూ పనిచేస్తున్నాడు. అందరి సహకారంతో మధుసూదన్ రెడ్డిని గెలిపించుకొని నియోజకవర్గ ప్రజలు సంక్షేమ పథకాలు పొందుతు న్నారు అని వారు అన్నారు.కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, మండల %ాదీజ% సెల్ అధ్యక్షు లు ఆవుల రాఘవేంద్ర,టౌన్ అధ్యక్షులు రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట్ నారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనివర్ధన్ రెడ్డి. వడ్డెరాములు, హనుమాన్ రావు,మహేష్. మార్కెట్ డైరెక్టర్ జానయ్య శ్రీ ను, రాజిరెడ్డి,మాజీ ఎంపిటిసి కురుమయ్య,రవీందర్ రెడ్డి, నెలివిడి మాజీ సర్పంచ్ కొండన్న యాదవ్,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్లో అక్రమ అరెస్టులు,హిందులపై జరుగుతున్న దాడులకు నిరసన ర్యాలీ

### - హిందు ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ డా.రాంబాబు




**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను,ఇస్కాన్ ప్రతినిధిని అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా గురువారం జిల్లా కేంద్రంలో హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ డా.రాంబాబు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం హనుమాన్ షిర్డీసాయిబాబా అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని హిందు వ్యాపార,వాణిజ్య సంస్థల యజమానులు స్వచ్ఛందంగా మూసివేసి రెండు గంటలు ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన ర్యాలీకి ఆదిత్యపరాశ్రీ స్వామిహాజరవుతారన్నారు.మానవాళికి సేవలు చేస్తున్న ఇస్కాన్ సంస్థను నిషేధించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. మైనార్టీలు అయిన హిందువులపై మత మౌఢ్యంతో దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. దాడులకు పాల్పడుతున్న అల్లరి మూకలను కఠినంగా అణచి వేయాలన్నారు. అమాయక హిందువులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. బంగ్లాదేశ్లో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగించేలా ప్రపంచ దేశాలు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ నిరసన ర్యాలీ సుభాష్ రోడ్డులో గల అవధూత్ మఠం నుంచి ప్రారంభమై సత్యనారాయణ చౌరస్తా దగ్గర మనవహారంగా ఏర్పడి ర్యాలీ పూర్తవుతుంది. అనంతరం ఐదు మంది కలిసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.నిరసన ర్యాలీకి హిందు బంధువులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ నగర చాలక్ డా.మధుసూదన్ రెడ్డి,విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి ప్రవీణ్,ఉపాధ్యక్షుడు శివరాజ్, అఖిల భారత అయ్యప్ప సేవ సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్యా, తదితరులు పాల్గొన్నారు.

## రేపు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులకు ,స్వాముల అక్రమ అరెస్టులకు నిరసనగా రేపు నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నారాయణ పేట హిందూ ఐక్యవేదిక మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపు ఉదయం 10:30 గంటలకు సుభాష్ రోడ్, అవధూత్ మఠం నుండి ర్యాలీ ప్రారంభమై శ్రీ సత్యనారాయణ చౌరస్తా లో మానవహారంతో మధ్యానం 12 గంటల కు ముగింపు కార్యక్రమం ఉంటుందని కావున హిందూ బంధువులందరూ స్వచ్ఛందంగా కాషాయ కండువా , కాషాయ జెండాలతో ఈ కార్యక్రమంలో పాల్గొని హిందూ ఐక్యతను చాటాలని కోరారు. అయ్యప్ప స్వాములు ,అన్ని కుల, వర్తక, వాణిజ్య, యువజన, మహిళా సంఘాలు తమతమ బ్యానర్ల తో హిందూ ఐక్య వేదిక కు మద్దతు తెలుపుతూ పాల్గొన వలసిందిగా విజ్ఞప్తిచేశారు.

## ఉమామహేశ్వర దేవస్థానంలో నిత్యాన్నదానానికి దాతలు విరాళం.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరముక ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని వనపర్తి పట్టణానికి విజయలక్ష్మి ఉమామహేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె భర్త కీర్తిశేషులు నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఆలయ ప్రాంగణంలో నిర్వహించే అన్నదానానికి 25 వేల రూపాయలు విరాళంగా ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందించిన ఆమెకు చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్వామివారి తీర్థప్రసా దాయాలు అందించారు.

## 22న జిల్లా కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కమిటీ ఎన్నిక
### - రఘువీర్ యాదవ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సదర్ సయ్యాట సభను జిల్లా కేంద్రంలో విజయవంతంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అఖిల భారత యాదవ మహాసభ వారు. జిల్లాలోని 13 మండలాలకు గాను మండల కమిటీలను డిసెంబర్ డిసెంబర్ 18వ తేదీలోగా ఏర్పాటు చేసి 22 డిసెంబర్ నాడు నారాయణపేట జిల్లా కేంద్రంలో పూర్తిస్థాయి జిల్లా కమిటీ ఏర్పాటు పై ఎన్నికలు నిర్వహించాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య యాదవ్ సమక్షంలో నిర్ణయించుకున్నారు. ఇట్టి ఎన్నికల కార్యక్రమానికి అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ గారు, జాతీయ కార్యదర్శి రమేష్ యాదవ్ గారు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య గారు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్ జిల్లా కన్వీనర్ తిరుపతి యాదవ్ తెలిపారు. మొన్న ఆదివారంనాడు పాలమూరు లో వారిని కలిసిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్, సదర్ కమిటీ అధ్యక్షులు గొల్ల బాలప్ప యాదవ్ కోశాధికారి టి గోపాల్ యాదవ్, ఉప కోశాధికారి చన్నప్ప యాదవ్ కోకన్వీనర్లు తిరుపతి యాదవ్, కృష్ణయ్య యాదవ్, జి చిన్నయ్య యాదవ్ జాయింట్ కన్వీనర్ లు రాజేష్ యాదవ్, కొండ చెన్నకేశవ యాదవ్ మీడియా ఇంచార్జ్ వై ఉషప్ప యాదవ్ తదితరులు ఉన్నారు. సదరు ఉత్సవాలను సమిష్టిగా సక్సెస్ఫుల్గా నిర్వహించిన విధంగా అఖిల భారత యాదవ మహాసభ మండల కమిటీలను జిల్లా కమిటీలను ఎన్నుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ నారాయణపేట జిల్లా నాయకులు నిర్ణయించినారు.ఐదవ తేదీ నుండి 18వ తేదీలోగా కోస్గి, గుండు మాల్ కొత్తపల్లి మద్దూర్ దామరగిద్ద నారాయణపేట్ ధనవాడ మరికల్ నర్వ మక్తల్ కృష్ణ మాగనూర్ ఉట్కూర్ మండలాల్లో యాదవ మహాసభ జిల్లా నాయకులు పాల్గొని కమిటీలను ఏర్పాటు చేస్తారు. ఆయా తేదీలలో ఆయా మండలాల్లోని యాదవ ప్రముఖులందరూ పాల్గొని మండల కమిటీ ఎన్నికల్లో పాల్గొనాల్సిందిగా కోరుచున్నాము.

## విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాల పంపిణీ



**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు మండల వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో దాదాపు 220 మంది విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలను అందజేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు ప్రతిరోజు పాఠశాలకు హాజరై క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని వికలాంగుల సంఘం సభ్యులు విద్యార్థులకు సూచించారు. తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలకు వాకిటి భీమశంకర్ బహుమతులను ఇప్పించి వాటిని గెలుపొందిన 30 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి, డి రవి కుమార్, ఆస్మా నిషాత్, విద్యావాలంటీర్ శ్రావణి, కృష్ణ మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు యస్. వేంకటేష్, ప్రధానకార్యదర్శి కృష్ణ, సభ్యులు మాళప్ప, రంగప్ప, తిమ్మప్ప, %దీవీ% ఫౌండేషన్ అధినేత బి. తిమ్మయ్య, యండి సోఫీ, గ్రామ ప్రజలు రామప్ప, మారేప్ప, రంగప్ప, బస్సణ్ణ, తాయప్ప, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, సురేఖ, నర్సమ్మ, చాంద్ బీ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు. 56

## ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి వినతిపత్రం ఇచ్చిన విఆర్ఏలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని మిగిలిపోయిన 3797 మంది వీఆర్ఏ వారసులకు కారుణ్య నియామకాలు ఇవ్వాలి అని నారాయణపేట జిల్లా వీఆర్ఏ జేఏసీ యూనియన్ అధ్యక్షుడు కే రమేష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 20555 మంది వీఆర్ఏ లు పే స్కేల్ కోసం 80 రోజుల నిరవధిక సమ్మె చేయగా గత ప్రభుత్వం జీవో నెంబర్ 81, 85 లను జారీ చేస్తూ 16758 మంది విఆర్ఎ లకు వారి విద్యా అర్హతల ప్రకారంగా పే స్కేల్ వర్తింపజేస్తూ వివిధ శాఖలకు బదిలీ చేయగా , పదవి విరమణ లేని 61 సంవత్సరాలు పైబడి మిగిలిన 3797 వీఆర్ఏ వారసులకు కూడా వీరి విద్య అర్హతల ప్రకారంగా ఉద్యోగాలు ఇవ్వాలని జీవో నెంబర్ 81 లో స్పష్టంగా పేర్కొనబడింది , జీవో వచ్చి 16 నెలలు గడిచింది నేటికీ 61 సంవత్సరాలు పైబడిన 3797 వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించలేదు కావున ఈ పదవి విరమణ లేని 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు త్వరితగతిన కారుణ్య నియామకాలు చేపట్టి మా జీవితాలలో వెలుగులు నింపాలని ఈ ప్రజా ప్రభుత్వాన్ని కోరుతున్నామని రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో అచలానందం, మంగమ్మ, యన్ భాను ప్రకాష్, రాజు, వెంకట్రాములు, కే నరసింహులు, ఆంజనేయులు, వివిధ మండలాలకు చెందిన 100 మంది వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా 2కే రన్ ను ప్రారంభించిన మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు





**ఐజ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ విజయోత్సవాలలో భాగంగాజోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి క్రొత్త బస్టాండ్ వరకు 2కే రన్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ను జెండా ఊపి మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రలో ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవాలను రానున్న తొమ్మిది రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమం లో ఎంతో ఉత్సాహం తో పాల్గొనేందుకు వచ్చిన కరాటే విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ మరియు కరాటే మాస్టర్ అయిన శేక్షావాలి ఆచారి, మేనేజర్ శ్రీ అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీ మాస్టర్ మధు కుమార్, కరాటే మాస్టర్లు శ్రీ సుధీర్, నవదీప్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది మరియు కరాటే విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేశారు.

## బాధితులు, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలి : సిఐ శివ శంకర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పోలీసులు స్టేషన్ కు వచ్చే బాధితులు,ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని నారాయణపేట సి.ఐ.శివశంకర్ అన్నారు. సర్కిల్ ఆఫీస్ పరిధిలో 13 మంది కానిస్టేబుల్స్ నారాయణపేట కి 5, రూరల్ పోలీస్ స్టేషన్ కి, 4, దామరగిద్దకు 4 రిని కేటాయించారు.వారితో మంగళవారం సీఐ శివశంకర్ మాట్లాడి విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ వారికి న్యాయం జరుగుతుందని భరోసా, భద్రత కల్పించాలని, వారితో మర్యాదగా, గౌరవంగా మాట్లాడాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ప్రతి ఒక్కరూ అన్ని రకాల విధులు నిర్వర్తించాలని , స్టేషన్ రైటర్, టెక్ టీమ్, కోర్టు డ్యూటీ, సమన్స్, మెడికల్, బ్లూ కోట్స్, పెట్రో కార్, రిసెప్షన్, బిట్స్, బందో బస్తూ, పిటిషన్ ఎంక్వయిరీ తదితర విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఐ రాముడు, ట్రైనీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల సాధికారతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
### - మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల,మేజర్ న్యూస్:** మెరుగైన జీవనానికి ఎంతో కీలకమైన విద్యా, ఉపాధి ఆరోగ్యం సంరక్షణ సాంకేతిక రంగాలలో అవకాశాలను కల్పించి దివ్యాంగుల సాధికారతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు లింగాల ప్రధాన రహదారులుగుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్సీ కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే తప్ప మనసుకు కాదని అన్నారు. దివ్యాంగులు వికలత్వ భావనలో ఉండరాదని ఆత్మస్థైర్యంతో పట్టుదల ప్రతిభతో రాణించాలని సూచించారు. దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాలలో రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తూన్నారని వివరించారు దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగుల ఆత్మన్యూనత భావాన్ని వీడి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిదంటూ ఏమీ లేదని అన్నారు. విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ లింగాల ఉపాధ్యాయులు శంకర్, సుశీల, సిఆర్పి హరిలాల్, కోఆర్డినేటర్ సాయి కుమార్, ఐఆర్పి కృష్ణయ్య పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ వనపర్తి రమణకు ఘన సన్మానం





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి బాలానగర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన రాజపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి రమణను మంగళవారం అతని మిత్రులు, అయ్యప్ప స్వాములు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వనపర్తి రమణ మాట్లాడుతూ తనకు డైరెక్టర్ పదవి వచ్చేందుకు కృషి చేసిన జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి, అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యవసాయపరంగా తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ రైతుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ వనపర్తి రమణ పేర్కొన్నారు.

# మృతుడికి నివాళులర్పించిన మాజీ సిడిసి చైర్మన్ భీసం చెన్నకేశవ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 1వ వార్డుకు చెందిన యూసుఫ్ అనారోగ్యం కారణంగా అకాల మరణం చందగా విషయం తెలుసుకున్న మాజీ సిడిసి చైర్మన్ భీసం చెన్నకేశవరెడ్డి మృతుడి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరమశిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ సిడిసి చైర్మన్ భీసం చెన్నకేశవ రెడ్డి మాజీ వైస్ ఎం.పి.పి గుంత మల్లేష్ ,ఉద్యమా కారులు ఎండి.బాబా, సీనియర్ నాయకులు ఎండి.తాహెర్ బాబా, మండల యూత్ అధ్యక్షులు పసుపుల నెహ్రూ, అక్బర్, ఇలియాజ్, పాల్గొని నివాళులర్పించారు.

# సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసిన అధికారులు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలం ఎదుట్ల గ్రామానికి చెందిన రైతు తన పొలానికి బాటలేదని ఆత్మహత్య ప్రయత్నం చేసిన పొలానికి సంబంధించిన అధికారులు మంగళవారం సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ తిలక్ రెడ్డి తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన సాయి రెడ్డి తన పొలానికి బాట లేకుండా శేఖర్ రెడ్డి అనే రైతు అడ్డుపడుతున్నారని ఇబ్బందుల గురిచేస్తున్నారని తాసిల్దార్ ప్రజావాణి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన ఉపయోగం లేదని కలెక్టర్ కార్యాలయం దగ్గర ఆత్మహత్యా నికి ప్రయత్నించగా అధికారులు స్పందించి మంగళవారం రోజు తాసిల్దార్ తిలక్ రెడ్డి దీప్తి సర్వే నిర్మల యాదయ్యలు గ్రామానికి వెళ్లి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి పోటీ రైతులను ఒప్పించి బాటను ఏర్పాటు చేసినట్ల తాసిల్దార్ తెలిపారు.

# ఆశ వర్కర్ల సమస్యల పై నేడు కలెక్టరేట్ ముట్టడి : సిఐటియు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆద్వర్యంలో నేడు జిల్లా కలెక్టరేట్ ధర్నాలో భాగంగా నారాయణపేట జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు జరుగు ధర్నాలో ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రాం అన్నారు.

# మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తా : నూతన వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్







**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి బాలానగర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవాజి శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ వ్యవసాయ రంగంపై అనుభవం ఉన్న తనకు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా బాధ్యతలు అప్పజెప్పిన జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి బాలానగర్ మండలంలోని రైతుల సమస్యలు వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ తెలిపారు. మొదటినుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న తనకు ఈ అవకాశం వచ్చేందుకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుకుగా కొనసాగుతూనే ఖానాపూర్ గ్రామ సర్పంచ్ గా, అంతకుముందు గ్రామ వార్డు సభ్యునిగా పనిచేసిన అనుభవం ఉన్న శేఖర్ గౌడ్ రైతుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీల అమలు కోసం 7న బిజెపి ఉద్యమబాట

## - నియోజక వర్గంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీవిజయవంతం చేయండి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అమలుకు సాధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చి తుంగలో తొక్కిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసులు అన్నారు.మంగళవారం నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ పాల్గొన్నారు.సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతు ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీల అమలుకు వత్తుడివ్యిసుకురావడానికే బిజెపి ఏడాది కాలం గడువిచ్చి ఇప్పుడు ఉద్యమబాట పెట్టిందన్నారు.అందులో భాగంగా ఈ నెల7న నారాయణపేట నియోజకవర్గంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉదయం 9 గంటలకు ర్యాలీ నారాయణపేట నుంచి ప్రారంభించి దామరిగిద్ద,కోయిల్ కొండ,మరికల్ , ధనవాడ మండలాల్లో నిర్వహించి నారాయణపేట జిల్లా కేంద్రానికి ర్యాలీ చేరుకుని పట్టణంలో భారీ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నర్సన్ గౌడ్ ,రామచంద్రయ్య, కెంచె .శ్రీనివాసులు,జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్యగౌడ్,కోశాధికారి సిద్ది వెంకట్రాములు,పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకట య్య,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్యరఘుపాల్ నాయకులు జి.కే.నర్సింహులు తిరుపతి రెడ్డి, గోపాల్రావు, సాయిబన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 2కె రన్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్, రెవెన్యూ అదనపు కలెక్టర్




**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం మున్సిపల్, క్రీడలు, యువజన శాఖల ఆద్వర్యంలో పట్టణ కేం ద్రంలోని స్టేడియంలో 2కె రన్ ను మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,రెవె న్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లు ప్రారంభించి పాల్గొన్నారు. స్టేడి యం నుండి ప్రారంభమైన 2 కె రన్ తెలంగాణా చౌరస్తా నుండి స్టేడియం వరకు కొనసాగింది. ఉత్సాహంగా సాగిన 2కె రన్ లో వివిధ శాఖలకు చెందిన అధికారులు, విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను ప్రారంభించడం జరిగిందనీ అన్నారు. ప్రజలకు, యువకులు, విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే ఈ 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయోవృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుందని అన్నారు. ఈ 2కె రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా క్రీడలు,యువజన అధికారి శ్రీనివాస్,డి.ఆర్.డి. ఓ నర్సింహులు,డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్,జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా,ఎల్.డి.ఎం.భాస్కర్,జిల్లా వై ద్య ఆరోగ్య శాఖ అధికారి డా .కె కృష్ణ, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు : పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు జై కొట్టి మంగళవారంతో సరిగ్గా ఏడాది పూర్తయిందని, తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమాన్ని కొనసాగిస్తున్న సీఎం రేవంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజా రంజక పాలన ప్రారంభమై ఏడాది పూర్తవుతోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని హామీలు నెరవేరుస్తూ దేశంలోనే కేవలం ఏడాది కాలంలో 50 వేల కోట్లకు పైగా రైతులకు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. దీంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల మార్గదర్శకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇతర మంత్రుల నేతృత్వంలో ప్రజలకు అందించబడ్డాయని అన్నారు రాబోయే నాలుగేళ్లు సైతం ఇదే తరహాలో ప్రజాకర్షణ పథకాలను అమలు చేసి తెలంగాణ ప్రజల అభిమానాన్ని చురకొంటామని తెలిపారు. రాష్ట్ర ప్రజలు సైతం కాంగ్రెస్ పార్టీకి అన్ని రకాలుగా అండగా నిలవాలని రాబోయే ఎన్నికల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మరోసారి కాంగ్రెస్ అండగా నిలవాలని కోరారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవశకానికి నాంది పలికి నేటికీ ఏడాది
## టీఎంఆర్ యువసేన సభ్యులు శివ యాదవ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మాజీమంత్రి నిరంజన్ రెడ్డి అధికారం చేతిలో ఉందని ఇష్టానుసారంగా ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా పాలన సాగించారు. స్వేచ్ఛ లేకుండా ప్రజలను హింసిస్తే ప్రజాక్షేత్రంలో మాజీ మంత్రిని వనపర్తి ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెప్పారు గతంలో తాను వనపర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై సోషల్ మీడియాలో వచ్చిన ఒక పోస్టును ఫార్వార్డ్ చేయడం వల్ల తనను చిత్రహింసలకు గురి చేశారని, పోలీసు అధికారిని అస్త్రంగా ఉపయోగించుకుని తన అధికారమధంతో విచ్చలవిడిగా దాడి చేయించి తనను తీవ్రంగా గాయపరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వనపర్తి ప్రజల శాపనార్థాలు తగిలి మంత్రి ఘోరంగాఓడిపోయారు కాంగ్రెస్ ప్రజాపాలనలో వనపర్తి ఎటువంటి నిర్బంధాలు, అక్రమ కేసులు, భూ కబ్జాలు, కమిషన్లు, ఎటువంటి అవినీతికి తావివ్వకుండా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అద్భుతమైన పరిపాలన అందిస్తున్నారు. వనపర్తి నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు సంబంధించిన వారు ఏదైనా కారణం చేత మరణిస్తే దహన సంస్కారాలకు ఆర్థికసహాయం చేస్తున్న గొప్ప మానవతావాది వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి అధికార మదంతో అహంకారం ప్రదర్శించే గత నాయకుని చూశాను, కానీ ప్రేమాభిమానంతో ప్రజా పరిపాలన చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే తూడిమేఘరెడ్డి టిఎంఆర్ యువ సైన్యం సభ్యులు మణిగిల్ల శివ యాదవ్.

### మున్సిపాలిటీలో టూకే రన్ ప్రారంభించిన కమిషనర్ రాజయ్య





**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పురపాలక సంఘం - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ విజయోత్సవాలలో భాగంగా నేడు పట్టణ పరిధిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా 2%ఎ% రన్ ను ఏర్పాటు చేయడం జరిగింది ఉదయం7:30 గంటలకు న్యూ ప్లాట్స్ మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ వరకు ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అలాగే ఉదయం 9:30 గంటలకు చౌక్ బజార్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది తరువాత పాత మున్సిపాలిటీ కార్యాలయంలో హెల్త్ క్యాంపు యందు మున్సిపల్ సిబ్బంది అందరికీ అందరికీ వైద్య పరీక్షలు చేయించడం జరిగింది అనంతరం నూతన నూతన పొదుపు సంఘాలకు 9 గ్రూపుల గాను 93,00,000=00 లక్షల చెక్కును %ాదీ×% బ్యాంకులో ఉన్న గ్రూపులకు అందజేశారు తదందరం మున్సిపాలిటీ కార్యాలయం నందు పాలిశుద్ధ సిబ్బందికి ప్రజాపాలనల్లో భాగంగా వారిని సన్మానించి ఉత్తమ సేవా పత్రాలు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ %ూ%, రాజయ్య వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి మెక్మాధికారి శ్రీకర్ జూనియర్ అసిస్టెంట్ నారాయణ వెంకట రాముడు ఆంజనేయులు వార్డ్ ఆఫీసర్లు కృష్ణ రామకృష్ణ యాదగిరి రైమతుల్లా ఆర్పీలు సుంకన్న రమేష్ లత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి ఆర్థిక చేయూత



**కోంుులకొండ మేజర్ న్యూస్ :** మండల 1999-2000 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి స్నేహితులు ఇటీవల అంకిల్ల మాజీ ఎంపీటీసీ రఘునాథ్ లివర్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న సందర్భంగా మహబూబ్ నగర్ ప్రైవేట్ హాస్పత్రిలో చికిత్స పొందుతున్నారని స్నేహితులు తెలుసుకొని,విషయం తెలు సుకున్న తోటి స్నేహితులు రఘునాథ్ ను పరామర్శించి ఆర్థికంగా వైద్య ఖర్చుల నిమిత్తము 50000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్ర ్మంలో రామస్వామి,రాఘవేందర్, వేణుచారి, దిలీప్,రఘువీర్ యాదవ్, రాఘవేందర్ కృష్ణ చారి, రవీందర్ గౌడ్, శ్రీనివాసులు, కృష్ణయ్య, వెంకటేష్, వీరేందర్ పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించండి



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ పట్టణ పరిధిలోని ఎస్సీ కాలనీలో సుమారు 6000 మంది ప్రజలు ఉన్న సరి సరిపోలనీ స్థలంలో స్మశాన వాటికను ఏర్పాటు చేసుకుని గత దశాబ్దాల కాలం నుండి అందులోనే శవాలను పూడుచుకుంటూ వస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం పక్కనే ఉన్న కులాల వాళ్ళు కొద్దికొద్దిగా పొలాల హద్దులను జరుపుతూ ఉన్న స్మశాన వాటికను కూడా కబ్జా చేసేసారు. ఇప్పుడు ఏదో కొద్దిగా ఒక మూలన స్థలం ఉంటే అందులో పూడ్చుకుంటున్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో పిచ్చి మొక్కలు చెట్లు పెరగడం వలన పూడ్చడానికి స్థలం లేక త్రవ్విన స్థలంలోనే మళ్లీ త్రవ్వి శవాల పుర్రెలు బయటకు వస్తున్న తీసివేస్తూ పూడ్చుతూ గుంత త్రవ్వడానికి ఉన్న వాళ్లు వ్యాధి బారిన పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు అంటూ కాలనీవాసులు అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకొని కబ్జా అయిన స్థలాన్ని కాపాడి స్మశాన వాటిక స్థలాన్ని పెద్దగా చేసి వందల మంది కు చనిపోయిన తర్వాత అయినా పూడ్చుకునేందుకు స్థలం కేటాయించాలని అధికారులను గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## మేడికొండ రోడ్డు సమీపంలో అదుపుతప్పి కారు బోల్తా



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల పరిధిలోనీ మేడికొండ గ్రామం నుండి ఐజ వెళ్లే రహదారిలో ఐజ వెళ్తున్న కారు అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. గత కొన్ని సంవత్సరాలుగా ఐజ మేడికొండ రోడ్డు అధ్వారంగా ఉన్న అధికారులు పట్టించుకోకపోయిన కారణంగానే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని గతంలో ఇదే రోడ్డులో ట్రాక్టర్ బోల్తా కొట్టి రైతులు గాయాలపాయలు అయ్యారని అలాగే కొన్ని రోజుల క్రితమే ఒక కారు బోల్తా కొట్టి ఒక వ్యక్తి తీవ్ర గాయాలు పాలయ్యారని అయినా అధికారులు ఇంతవరకు పట్టించుకోకుండా రోడ్డును బాగు చేయకుండా ఉన్నారని గ్రామస్తులు వాపోయారు.

## ఐజ పట్టణం మార్కెట్ యార్డ్ (గంజ్ ) లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





**ఐజ మేజర్ న్యూస్ :** ఈరోజు ఐజ పట్టణం లోని మార్కెట్ యార్డు రైతు వేదిక దగ్గర సంతోషిమాత మేప్మో ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో... అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప, ఐజ మున్సిపాలిటీ చైర్మన్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసుల ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు. సన్న రకాలకు బోనస్ 500 రూపాయలు... తేమశాతం 17...ఉండి, ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320.. సాధారణ రకం వరి ధాన్యానికి 2300 రూపాయల రైతు గిట్టుబాటు ధరను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం నిజంగా హర్షించదగ్గ విషయం అని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## రెండు లక్షలపై ఉన్న రైతులందరికీ రుణ మాఫీ చేయాలి
### - జోగులాంబ గద్వాల జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఈదన్న



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ శరతులు లేకుండా రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని తెలంగాణ రైతు సంఘం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అల్లంపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు.%దీ%.నరసింహులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన 48 లక్షల మంది రైతాంగానికి ప్రతి కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని చెప్పడం విడ్డూరంగా ఉందని ,ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 18 లక్షల మంది రైతులు రుణమాఫీ పథకం లబ్ధి చేకూరడం లేదని, గౌరవ ముఖ్యమంత్రి గారు రెండు లక్షల పైగా ఉన్న రుణాలను రైతులు తమ ఖాతాలో చెల్లిస్తే ప్రభుత్వం వైపు నుండి 2 లక్షల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పి ఇప్పుడు మాట చెప్పడంతో రైతులు వారి ఖాతాలో జమ చేయడం జరిగింది ఇంకొంతమంది ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు ఈ క్రమంలో ముఖ్యమంత్రి గారు రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని అనడం సరైనది కాదని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పై పునరాలోచన చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిగిలిపోయిన రైతాంగానికి రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేయడమైనది కార్యక్రమంలో రైతులు తిరుపాలు గణేష్ ఖాజా హుస్సేన్ మద్దిలేటి నరహరి ఉన్నారు.

## నిందితుని కఠినంగా శిక్షించాలి
### - కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** నాగమణి కుల దురంహకార హత్యకు పాల్పడిన నిందితుని కఠినంగా శిక్షించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజుడిమాండ్ చేశారు. మంగళవారం అల్లంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకున్నదని అగ్రకుల దురంకారంతో కానిస్టేబుల్ నాగమణినీ తన సోదరుడు పరమేష్ కుల దురంకార హత్యకు పాల్పడ్డాడని తక్షణమే పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామానికి చెందిన నాగమణి అనే కానిస్టేబుల్ నవంబర్ 10 యాదగిరిగుట్టలో శ్రీకాంత్ అనే దళిత యువకుడిని కులాంతర వివాహం చేసుకున్నదని ఆగ్రహం తట్టుకోలేక అత్యంత దారుణంగా హత్య చేశాడని అన్నారు కులాంతర వివాహం చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని కులాంతర వివాహితుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేయాలని కోరారు ప్రతిఘటన పత్రిక విడుదల చేసిన వారిలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి కార్యదర్శి నాగరాజు టౌన్ కార్యదర్శి అయ్యప్ప రైతు సంఘం నాయకులు నరసింహ ఖలీల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వండి
### - అండ్ ఆర్ కమీషనర్ కు కిష్టారం రైతుల వినతి



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్ల మండల పరిధిలోని ఉదండాపూర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన కిష్టారం గ్రామ రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు ఇంటి స్థలాలు ఇవ్వాలని కిష్టారం గ్రామ రైతులు కోరారు. మంగళవారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డినీ కిష్టారం గ్రామ రైతులు కలిశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. కమిషనర్ ను కలిసిన వారిలో సర్పంచ్ నర్సింలు, ఎస్ .లక్ష్మయ్య, హెచ్. బన్సీలాల్ , మున్నూరు కృష్ణయ్య, పాలెం రాజేందర్ గౌడ్ ఉన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ప్రపంచ దివ్యంగుల దినోత్సవం పురస్కరించుకొని జడ్చర్ల భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థినీ,విద్యార్థులకు జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత పళ్ళు, బహుమతులు ప్రధానం చేశారు. దివ్యాంగులకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలతను భవిత సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రఘురాం గౌడ్, ఉమా శంకర్ గౌడ్, జ్యోతి,లత,భవిత కేంద్రం నిర్వాహకురాలు విజయలక్ష్మి ,సునీత నాయకులు కోనేటి నర్సిములు, పరమటయ్య గోనెల రాధాకృష్ణ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** సందర్భంగా మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణం లో ప్రాథమిక పాఠశాల నందూ పాఠశాల ప్రధానోపాధ్యాయు విజయమోహన్ అధ్యక్షతన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది దీనికి ప్రత్యేక అతిథిగా మండల విద్యాధికారి బాలకిషన్ హాజరయి మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది వాటికి అందరూ అందుకోవాలని దివ్యంగులైన పిల్లలు అందరూ చదువు కోవాలని. వారందరికీ ప్రభుత్వము ఉద్యోగ విద్య ఉపాధి లో అవకాశాలు కల్పించింది అని మండల విద్యాధికారి కోరండం. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆటల పోటీలు చిత్రలేఖన వ్యాసరచన లో గెలుపొందిన విద్యార్థులకు ప్రైజులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి రాఘవేందర్, జైపాల్ ఏ పి ఎం, రఘు, పాఠశాల ఉపాధ్యాయులు లాల్ సింగ్, రజిత, దేవి, శివలింగం, అనిల్ పాల్గొనడం జరిగింది.

## దివ్యాంగులను ప్రోత్సహించాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** దివ్యాంగులలో ప్రత్యేకమైన శక్తియుక్తులు ఉంటాయని వారిని ప్రోత్సహిస్తే చరిత్ర సృష్టిస్తారని ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ నోడల్ అధికారి రమాకాంత్ లు అన్నారు మంగళవారం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధాన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ వ్యక్తులకు దివ్యంగా లు ఏమాత్రం తీసుకోరని వారిని ప్రేమించి సేవించాలని వారికి తోడ్పడితే వారు చరిత్ర సృష్టిస్తారని వారికి ప్రత్యేకతలు కలిగి ఉంటారని దృష్టి లేని వారు బ్రెయిన్ లిపి ఆధారంగా అభివృద్ధి సాధించగలరని స్టీఫెన్ హాకింగ్ వంటి దివంగుడు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు సాధారణ వ్యక్తుల కంటే దివ్యాంగులలో ప్రత్యేకమైన శక్తియుక్తులు ఉంటాయని వారిని ప్రోత్సహించడం మన అందరి కర్తవ్యం అని అన్నారు ఐ ఈ డి ఆర్ పి కృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు భోజన వసతి కల్పించారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం..



**వెల్దండ మేజర్ న్యూస్ :** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్సీ భవనంలో మండల విద్యా అధికారి చంద్రుడు ఆధ్వర్యంలో. స్పెషల్ లీడ్ విద్యార్థులకు. క్రీడలు నిర్వహించారు అనంతరం క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారుఈ కార్యక్రమంలో. ప్రధానోపాధ్యాయులు. రవీందర్ రావు. రాజశేఖర్. స్పెషల్ లీడ్ టీచర్లు. సరిత. గీత. కోఆర్డినేటర్ బాలయ్య గౌడ్. ఎమ్మార్సీ సిబ్బంది. తిరుపతి చంద్రశేఖర్ ఆంజనేయులు అంజియా పెంటయ్య. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉద్యమంలో అగ్నికి ఆహుతలైన తొలి అమరుడు శ్రీకాంత్ ఆచారి 15వ వర్ధంతిని మంగళవారం నాడు బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలరాజు ఎండి మతిన్ టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు చెన్నారం రాజు రాజేష్ గౌడ్ మన్యం నాయక్ వడ్డే గోపాల్ కాశీనాథ్ సురేందర్ శరత్ బాబు ఎద్దుల గోపాల్ బ్రహ్మచారి ఎం యాదగిరి మన్నూర్ శ్రీకాంత్ బి శ్రీను లక్ష్మయ్య వెంకట్ రాములు వెంకటేష్ కురుమయ్య బాలయ్య బక్కన్న తదితరులున్నారు.



**వెల్దండ మేజర్ న్యూస్ :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలిప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం. ఈ సందర్భంగా ఆయన శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా. బిఆర్ఎస్ జిల్లా నాయకులు. సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ .మాట్లాడుతూ శ్రీకాంత్ చారి. తొలి ప్రాణ త్యాగ ఫలితమే రాష్ట్ర ఏర్పాటుకు పునాది పడిందని . రాష్ట్రం కోసం తన నిండు ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడని. అలాంటి. త్యాగధనుడు కి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నిరంజన్. మాజీ ఎంపీటీసీ లింగం. మండల నాయకులు. ప్రసాద్. శ్రీనివాస్. రవికుమార్ గౌడ్. హనుమంతు గంగాధర్ నారాయణ . శేఖర్. రవి .సైదులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతా చారికి ఘన నివాళి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణ సాధన కోసం అసువులు బాసిన శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా నిన్న మంగళవారం మండల కేంద్రంలో జెకె ట్రస్ట్ కార్యాలయంలో నవాబుపేట్ మండల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటయ్య చారి ప్రధాన కార్యదర్శి పాండురంగా చారి,ఉపాధ్యక్షులు భోజయ్యచారి,కార్యవర్గ సభ్యులు సుధాకర్ చారి,శేఖర్ చారి,బ్రహ్మంచారి,సత్యంచారి, వాసుచారి,గణేష్ చారి, మహేష్ చారి,వీరన్న చారి,భాస్కర్ చారి,రాఘవేందర్ చారి,మురళి చారి,రవి చారి,రామకృష్ణ చారి,నరసింహులు చారి,విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి కి ఘన నివాళులు



**జడ్చర్ల మేజర్ న్యూస్:** తెలంగాణ మలిదశ పోరాటంలో అసువులు బాసిన శ్రీకాంతాచారి కి టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు . కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి,పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల మురళి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమకారుడు విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు మురళి చారి



**లింగాల, మేజర్ న్యూస్:** మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మ బలిదానం ఊపిరివదిలి ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పుట్టోజు మురళి చారి అన్నారు. మంగళవారం శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని లింగాల ప్రధాన కూడలిలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రీకాంతాచారి కి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మ బలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తి నింపారని అన్నారు. శ్రీకాంతాచారి ఆత్మబలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదిలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం కొండయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు నిరంజనాచారి, బ్రహ్మచారి, ప్రసాద్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి వర్ధంతి నివాళులు అర్పించిన విశ్వకర్మ సంఘం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయనకు నారాయణపేట పట్టణ కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తా దగ్గర మోనేశ్వర సంగం విశ్వకర్మ నాయకులు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజలను కదిలించిన గొప్ప అమరుడు శ్రీకాంతచారి అని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని పామాయిల్ రైతులకు లాభసాటి

## - సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల, జిఎంఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

## - పామాయిల్ రైతు వేముల హరీష్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పామాయిల్ గెలల ధరల పెంపుదలపై రైతు వేముల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్ రెడ్డి చిత్రపటాలకు పామాయిల్ రైతులు రైతు సంఘాల నాయకులు పాలభిషేకం చేయడం జరిగింది. గతంలో పామాయిల్ గెలలు టన్నుకు 13 వేల రూపాయలు ఉండగా , ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి హయాంలో టన్నుకు 21 400 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వేముల హరీష్ రెడ్డి మాట్లాడుతూ పామాయిల్ రైతులకు అధిక ధరలు అందించి రాష్ట్రంలో సాగు లాభసాటి చేసి, అన్నదాతలను ప్రోత్సహించిందన్నారు. గతంలో ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం ఎత్తేసేవారని.. దాంతో గెలల ధర తగ్గి రైతులకు నష్టం వచ్చేదని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మూడి పామాయిల్ సుంకాన్ని పెంచుతూ కేంద్రం ఉత్తరులు జారీ చేయడం పట్ల 12 కోట్ల లబ్ధి చేకూరనుందన్నారు. గెలల ధరల పెంపుదలతో పామాయిల్ సాగుపై మరికొందరి రైతులు మొగ్గుచూపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల హరీష్ రెడ్డి. సీడీసీ చైర్మన్ గొల్ల బాబు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీజే బాబు , రైతు సంఘం అధ్యక్షులు ఎస్ వెంకటేష్, శ్యామ్ సుందర్ రెడ్డి, సాయిల్ యాదవ్, నరేందర్ రెడ్డి, రైతులు బుచ్చన్న, లక్ష్మారెడ్డి, పి వెంకటేశ్వర్ రెడ్డి , మాధవ్ అన్న , రామచంద్ర రెడ్డి , వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# భవిత సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

## - జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** దివ్యాంగ చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన భవిత సెంటర్ లను సద్వినియోగం చేసుకోవాలని డీఈఓ ప్రవీణ్ కుమార్ తల్లి దండ్రులను కోరారు. స్థానిక ఎమ్ ఆర్ సి లోని భవిత సెంటర్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మండల విద్యాశాఖ అధికారి కే. మంజుల దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.ప్రవీణ్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. భవిత సెంటర్లలో ప్రభుత్వం దివ్యాంగుల కోసం అందించే సదుపాయాలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. తలిదండ్రులు వారి పిల్లలను ప్రతిరోజు సమీప భవిత సెంటర్లకి పం పించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి చిన్నారుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా సెక్టోరల్ అధి.కారి బి.బాలు యాదవ్ , భవిత సెంటర్ ఐఈఆర్‌పీలు, ఎమ్ఆర్సి సిబ్బంది విద్యార్థులు, విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల బోర్డు సభ్యుడుగా ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వన్యప్రాణుల బోర్డు నూతన సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ముఖ్యమంత్రి అధ్యక్షుడిగా అటవీశాఖ మంత్రి ఉపాధ్యక్షులుగా ఉండే ఈ బోర్డులో నల్లమల ప్రాంతం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను సభ్యుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్నందున ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ఈ అవకాశం కల్పించారు. వన్యపురాన్ల బోర్డు సభ్యుల పదవీకాలం మూడు సంవత్సరాలపాటు ఉంటుంది.

# నేటి నుంచి ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు

## - రూ.82 కోట్ల పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

## - 4 వ తేదీ నుంచి 8 వరకు మండలాల్లో కార్యక్రమాలు - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రూ.82 కోట్ల తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈనెల 4 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకూ అన్ని మండలాల్లో ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేయనున్నామని వివరించారు. ప్రజాపాలనలో భాగంగా రాబోయే ఐదు రోజులలో చేపట్టనున్న కార్యక్రమాలకు సంబంధించి మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 4వ తేదీన బాలానగర్, రాజాపూర్, 5వ తేదీన నవాబుపేట, జడ్చర్ల టౌన్, 6 వతేదీన జడ్చర్ల మండలం, జడ్చర్ల టౌన్, 7 వ తేదీన మిడ్జిల్, 8 వ తేదీన ఊర్కొండ మండలాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.4 వ తేదీన బాలానగర్ మండలంలోని గంగధారిపల్లి లో పంచాయితీభవనానికి శంఖుస్థాపన, బాలానగర్ ప్రభుత్వాసుపత్రిలో దయాలసిస్ సెంటర్ కు ప్రారంభోత్సవాలు ఉంటాయని చెప్పారు. గౌతాపూర్, నందారం, నేరెళ్లపల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి, పెద్దబావి తాండా, పలుగు తాండా, తిరుమలగిరి గ్రామాల బీటీరోడ్ల నిర్మాణానికి, పెద్ద రేవల్లి లో సీసీ రోడ్ నిర్మాణానికి, చిన్న రేవల్లిలో అంగన్ వాడి భవన నిర్మాణానికి శంఖుస్థాపనలు చేస్తామన్నారు. అలాగే అదేరోజున రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడలో విద్యుత్ సబ్ స్టేషన్, సిమెంటు రోడ్ల నిర్మాణానికీ, నాన్ చెరువు తాండాలో పంచాయితీ భవన నిర్మాణానికీ, చెన్నవెల్లిలో అంగన్ వాడీ భవన నిర్మాణానికీ శంఖుస్థాపనలు చేస్తామని చెప్పారు. దీంతో పాటుగా సోమ్లా నాయక్ తాండా, రాజాపూర్, దోండ్లపల్లిలో బీటీ రోడ్ల నిర్మాణానికి కూడా శంఖుస్థాపనులు చేస్తామని తెలిపారు. 5 వ తేదీన నవాబుపేట మండలంలోని కేశవరావుపల్లిలో పంచాయితీ భవనానికీ, కూచూరులో అంగన్ వాడి భవన నిర్మాణానికీ, నవాబుపేటలో సీసీ రోడ్ నిర్మాణానికి, చౌడూరు గవర్నమెంట్ హైస్కూల్ లో టాయిలెట్ల నిర్మాణానికీ, తీగలపల్లి గేటు వద్ద బీటీ రోడ్ నిర్మాణానికీ శంఖుస్థాపనలు చేస్తామని అనిరుధ్ రెడ్డి తెలిపారు. అదేరోజున సాయంత్రం జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్ లో జరిగే కార్యక్రమంలో మెప్మా మహిళా గ్రూపుల సభ్యులకు రూ.1.50 కోట్ల రుణాలను పంపిణీ చేస్తామన్నారు. 6 వతేదీన జడ్చర్ల మండలంలోని ఎక్వాయిపల్లి, పెద్ద ఆదిరాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి, చిన్న ఆదిరాల, గుట్టకాడిపల్లి, మర్రిచెట్టు తాండా, బోయలకుంట క్రాస్ రోడ్ లో బీటీ రోడ్ల నిర్మాణానికీ, ఆలూరులో అంగన్ వాడి, శిఖరగానిపల్లిలో పంచాయితీ భవన నిర్మాణానికీ శంఖు స్థాపనలు చేస్తామని తెలిపారు. అలాగే జడ్చర్ల పట్టణంలోని 27వ వార్డు ఇందిరానగర్, 6 వ వార్డు పాత బజార్ లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపనలు చేస్తామని చెప్పారు. 7వ తేదీన మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి, బైరంపల్లి, దోనూరు, వాడ్యాల, కేజీబీవీ స్కూల్, మసిగుండ్లపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి, చిల్వేరులో అంగన్ వాడి భవన నిర్మాణానికి, బోయిన్ పల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి, మిడ్జిల్-కొత్తపల్లి డబుల్ రోడ్ బీటీరోడ్ నిర్మాణానికీ శంఖుస్థాపనలు చేస్తామని మ్మెల్యే చెప్పారు. 8వ తేదీన ఊర్కొండ మండలంలోని ముచ్చర్లపల్లి, జకినాలపల్లి, ఇప్పపహాడ్ లలో సీసీ రోడ్ల నిర్మాణానికీ, రాచాలపల్లిలో బీటీ రోడ్ నిర్మాణానికీ, జకినాలపల్లిలో కొత్త చెరువు నిర్మాణానికీ, గుండ్లగుంటపల్లిలో అంగన్ వాడి భవన నిర్మాణానికీ శంఖుస్థాపనలు చేస్తామని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని తంగిడిగి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల మంజూరు కాగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఆనంతరం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మండల కేంద్రంలోని 12 లక్షల రూపాయలతో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లకు సొంత భవనాలు లేకపోవడంతో చాలీచాలని కిరాయి గదులలో అంగన్వాడి కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వం చిన్నారుల భవిష్యత్తు కోసం సొంత భవనాల్లో అంగన్వాడి కేంద్రాలు నడవాలని ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులు విద్యను అభ్యసించి,చిన్నారులకు ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న పౌష్టికారాన్ని మోనూ ప్రకారం ప్రతిరోజు అందించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్, యువజన అధ్యక్షులు పల్లె సురేష్, ఎంపీడీవో జానయ్య,విజయ్ గౌడ్, నారాయణ,తమప్ప, మాజీ ఎంపిటిసి శారద నాగప్ప,మాజీ సర్పంచ్ మహదేవ్ ,ఎంఈఓ నిజాముద్దీన్, ఆనంద్ గౌడ్, సుదర్శన్, అంగన్వాడి సూపర్వైజర్ , సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మార్కెట్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

## - హాజరు కానున్న మంత్రి జూపల్లి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వావిళ్ళ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, పాలకవర్గం సభ్యులు బుధవారం పదవి ప్రమాణ స్వీకారోత్సవం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో నిర్వహించనున్న కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏర్పాట్లను కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ లు ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, వెల్దండ పిఎసిఎస్ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, శాన్ వాజ్ ఖాన్ లు పరిశీలించారు, ఈ కార్యక్రమంలో రమాకాంత్ రెడ్డి, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్

గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757